# నర్సరీ రాజ్యానికి రారాజు
# పల్ల వెంకన్న

జి. వల్లీశ్వర్

ఎమెస్కో



**Palla Venkanna**
**An Uncrowned King of Nursery Kingdom**
**–G. Valliswar**

**నర్సరీ రాజ్యానికి రారాజు పల్ల వెంకన్న**
**– జి. వల్లీశ్వర్**

మూలకథ : **పెన్మెత్స సుబ్బరాజు**

సంపాదకులు : **డా॥ డి. చంద్రశేఖర రెడ్డి**

ముద్రణ : **జూలై, 2021**

ISBN : 978-81-952308-5-3

మూల్యం : రూ. **175/-**

టైటిల్ డిజైన్: **జి. పురుషోత్త్ కుమార్**

ప్రింటర్స్ : **రైతునేస్తం ప్రెస్,** హైదరాబాదు.

ప్రచురణ
**ఎమెస్కో బుక్స్ ప్రై.లి.**
1–2–7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ,
హైదరాబాద్ –500 029, తెలంగాణ.
e–mail : emescobooks@yahoo.com
www.emescobooks.com

బ్రాంచ్ ఆఫీసు
**ఎమెస్కో బుక్స్ ప్రై.లి.**
33–22–2, చంద్రం బిల్డింగ్స్
సి.ఆర్. రోడ్, చుట్టుగుంట
విజయవాడ–520 004, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 0866–2436643
e–mail : emescovja@gmail.com
sahithi.vja@gmail.com

# పనిచేయని కాళ్లతో మైళ్లకు మైళ్లు...

"మత్రి చెన్నారెడ్డిగారు బాకీ పెట్టారు బాబయ్యా.... తెచ్చుకోవాలా! ఎట్లా? చాదర్‌ఘాట్ బ్రిడ్జీ దగ్గర బస్సు దిగేది. అక్కడ్నుంచి తార్నాకలో చెన్నారెడ్డి గారింటికి నడుచుకుంటూ వెళ్లిపోయేది. అంతే!.... అక్కడ్నుంచి మళ్లీ ఎమ్మెల్యే క్వార్టర్సున్నాయి గదా! అక్కడ మా వాళ్లెవరో వుండేవాళ్లు. అక్కడికి నడుచుకుంటూ వెళ్లిపోయేది. మూడు నాల్రోజులు అట్లా తిరిగాక వసూలయిన పైకం తీసుకునేది. మా వూరొచ్చేసేది. ఇలాగే చేశా నర్సరీ మొక్కల వ్యాపారం చాలా కాలం...."

ఏదో అరటిపండు ఒలిచి తినేసినంత చులాగ్గా చెప్పేస్తున్నారు పల్ల వెంకన్న.

విస్తుపోయి, అలాగే చూస్తున్నాను.

"నిజం చెప్పండి. పని చేయని ఈ రెండు కాళ్లతో అంతంత దూరం నడిచి వెళ్లేవారా?"

"రెండు కాళ్లేనేంటి? ఇది లేదూ మూడోది!" అంటూ చేతికర్ర చూపించారు వెంకన్న.

"ఎందుకంత కష్టపడ్డారు?"

"పొట్టగడవద్దేంటి? మా వెనకాలేమన్నా ఇనాములున్నాయా తిని కూర్చోటానికి!...."

"నిజం చెప్పండి. అంతంత దూరం మొక్కలమ్ముకోవటం కోసం ఈ కర్రతో నడిచేవారా?"

"ఏంటీ? ఇప్పుడూ నడుస్తాను. చూస్తారా!....."

అంతలో మా కారు నర్సరీ చేరుకుంది. పల్ల వెంకన్న ఎవరి సాయంలేకుండా ఆ స్కార్పియో కారు ముందు సీట్లోంచి తన చేతి కర్రసాయంతో టకటక దిగేసి చకచకా నడుచుకుంటూ వెళ్లిపోతున్నారు.

నేనింకా కారు దిగుతూనే వున్నాను.

ఆ పల్ల వెంకన్న వయస్సు ఇప్పుడు 82 ఏళ్లు!!!

★★★